క్లుప్తంగా

మధుసూదన్‌రావు ఆశయాలు కొనసాగిద్దాం



మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీన్ రవికుమార్, తదితరులు

కాజీపేట అర్బన్: నాటి ఆర్ఈసీ నేటి నిట్ వరంగల్ వ్యవస్థాపకుడు మాజీ ఎంపీ ఇటికాల మధుసూదన్‌రావు ఆశయాలను కొనసాగిద్దామని నిట్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ పులి రవికుమార్ తెలిపారు. ఈమేరకు మధుసూదన్‌రావు 105వ జయంతి సందర్భంగా నిట్ వరంగల్ ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సుంకరి వేణుగోపాల్, రాంచందర్, పోశాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐసీ కోఆప్షన్ సభ్యుడిగా పీవీ.నారాయణరావు



వరంగల్: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) పరిధిలోని ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ కమిటీ కోఆప్టెడ్ సభ్యుడిగా వరంగల్‌కు చెందిన ప్రముఖ సీఏ పీవీ.నారాయణరావును నియమిస్తూ ఎస్ఆర్ఐసీ చైర్మన్ సీఏ పన్నారాజ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నిస్తానని, తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

9న 'గుండె చప్పుడు' ఆవిష్కరణ


హన్మకొండ కల్చరల్: సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ, రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత మెట్టు మురళీధర్ రచించిన గుండె చప్పుడు మినీ కవితల పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీన ఆదివారం ఉదయం హనుమకొండ నక్కలగుట్టలోని ఆర్‌సీటీఏ భవన్‌లో నిర్వహించనున్నట్లు సహృదయ అధ్యక్ష, కార్యదర్శులు గన్నమరాజు గిరిజామనోహరబాబు, ఎన్వీఎన్ చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, ఆర్‌సీటీఏ అధ్యక్షుడు పులి సారంగపాణి, కార్యదర్శి మల్లారెడ్డి అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



హసన్‌పర్తి: గుండ్లసింగారంలోని షిరిడి సాయి ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించనున్న బీఆర్ఎస్ 1, 2వ డివిజన్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, జంగా కుమార్ పిలుపునిచ్చారు. ఆయా డివిజన్లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశాల్లో వారు మాట్లాడారు. సమావేశాల్లో పీఏసీఎస్ చైర్మన్లు గోపాల్‌రెడ్డి, మేర్గు రాజేష్, నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, కుమార్, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల అడ్డా ప్రారంభం



కాజీపేట: కాజీపేట ప్రధాన రహదారి డీమార్ట్ ఎదురుగా ప్రతాపరుద్ర ఆటో యూనియన్ అడ్డాను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గద్దం నరహరి, నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కాజీపేట చౌరస్తాలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో చీఫ్‌విప్ పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వాహనదారుడి దుర్మరణం

హసన్‌పర్తి: బైక్ అదుపుతప్పి ఆగిఉన్న టిప్పర్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. నగరంలోని కిట్స్ క్రాస్ సమీపంలో బుధవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన శనిగరపు నరహరి (45), కుల (మేదర) వృత్తిని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వ్యక్తిగత పని నిమిత్తం హనుమకొండకు బుధవారం బైక్‌పై వెళ్లి జమ్మికుంటకు తిరిగి వెళ్తుండగా కిట్స్ సమీపంలో ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొట్టాడు. దాంతో నరహరి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ వరంగల్ సర్కిల్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కమాండెంట్ సింధుశర్మ, సిబ్బంది



బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి

భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం నగరవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పలు చట్టాలకు రూపకల్పన చేసి హక్కుల సాధనకు కృషి చేశారని పలువురు గుర్తుచేసుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ అయిలయ్య, తదితరులు



డీసీసీ భవన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మడికొండ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బాపూజీనగర్ మెయిన్‌రోడ్డులో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వెంకట్రామ జంక్షన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



న్యూశాయంపేటలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మామిండ్ల రాజు, తదితరులు



హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ -టీఎస్ నాయకులు



పెద్దమ్మగడ్డలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న స్థానికులు



కేయూలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఉద్యోగ సంఘాల బాధ్యులు



హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఐఈఓ గోపాల్, ప్రిన్సిపాల్ ధర్మేంద్ర



కేయూలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

మడికొండ: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మడికొండలోని కరిష్మా గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీకి ఆయన హాజరై మాట్లాడారు. అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. అన్ని కుల, మతాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో 46, 64 డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికారెడ్డి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, నాయకులు బొల్లికొండ వినోద్, గాండ్ల భిక్షపతి, రఘు, అల్లం శ్రీనివాస్, కుందురు రాజేష్‌రెడ్డి, భిక్షపతి, దువ్వ శ్రీకాంత్, ముస్లిం పెద్దలు చోటు బాయ్, ఫారుఖ్, వాజీద్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



మడికొండ: కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన నార్లగిరి ధర్మయ్య (70) అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు అనంద్ భాస్కర్ బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, బొల్లికొండ వినోద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

43వ డివిజన్‌లో..



కరీమాబాద్: 43వ డివిజన్ మామునూరుకు చెందిన ఎర్ర కొమురమ్మ మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబాన్ని కార్పొరేటర్ ఈదురు అరుణ బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు విక్టర్, స్పందన, సారయ్య పాల్గొన్నారు.

గుడిసెవాసులు ఇళ్లను అమ్ముకోవద్దు



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్, పోలీసులు

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ పరిధిలోని ఉర్సు చెరువు ప్రాంతంలోని డీకేనగర్ గుడిసెవాసులు తమ ఇళ్లను అమ్ముకోవద్దని, ఒకవేళ అమ్ముకుంటే ప్రభుత్వ పరంగా కేసులు నమోదు చేస్తామని మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ హెచ్చరించారు. కొందరు తమ ఇళ్లను అమ్ముకున్నారని కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించిన నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఎస్సై సాంబయ్య, కార్పొరేటర్ మరుపల్ల రవి.. కాలనీని బుధవారం సందర్శించారు. ఆ ప్రాంతంలో ఉంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుండే రాజు, పోలెపాక మల్లేశం, గౌతం, సురేష్, నరసింహ, రంజిత్, రమ, శారద, ముంతాజ్, శిరీష, కొమురమ్మ, సంధ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై ప్రధానికి పోస్ట్‌కార్డులు



పోస్ట్ కార్డులను ప్రధానికి పోస్ట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మడికొండ: రైతుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నీలం వేణుయాదవ్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డులను మడికొండ పోస్టాఫీస్‌లో డబ్బాలో బుధవారం వేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులపై కేంద్రం పెనుభారం మోపుతూ వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలను తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కాజీపేట మండలం కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దేవోజీ కొండయ్య, సింగి సారయ్య, సమ్మయ్య, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, వస్కుల శంకర్, మెట్టుగుట్ట మాజీ చైర్మన్ కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, బిల్ల రవీందర్, దువ్వ విజయ్, గుర్రం జ్యోతి అమర్‌నాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్‌లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని వీహెచ్‌పీ నగర కార్యదర్శి శ్రీరాం ఉదయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు యాత్ర ప్రారంభం కానున్న రంగశాయిపేట మహంకాళి దేవాలయం సభాస్థలిని నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ సాయంత్రం 3.30 గంటలకు మహంకాళి దేవాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమై కరీమాబాద్, వరంగల్ చౌరస్తా, కాశిబుగ్గ, పోచమ్మమైదాన్, ఎంజీఎం కూడలి, ములుగు రోడ్డు, హనుమకొండ చౌరస్తా మీదుగా పద్మాక్షి దేవాలయం, హనుమద్గిరి వరకు సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ బాధ్యులు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి, ఎలగందుల రాజు, నాగుల ప్రసాద్, గూడూరు రాకేష్, ఏడెల్లి సందీప్‌రెడ్డి, ప్రవీణ్, కోటేశ్వర్, ప్రమోద్, సాయికుమార్, రోహిత్ యాదవ్, సాయిరాం, ప్రకాశ్, రాజేష్, కిరణ్, హరీష్, గోపి, కుషాల్, ఓంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బండి' అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసనలు



వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తూ..



మామునూరు: ఆర్టీఏ జంక్షన్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



హసన్‌పర్తి: రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

వరంగల్ చౌరస్తా: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టును నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్‌లో ఆ పార్టీ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్ బాబు, బాకం హరిశంకర్, సముద్రాల పరమేశ్వర్, పోలెపాక మార్టిన్ లూథర్, బైరి శ్యాంసుందర్, శ్రీరాముల మురళి మనోహర్, రఘునాథ్‌రెడ్డి, మాదాసు రాజు, కనుకుంట్ల రంజిత్, ఓబీసీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను విడుదల చేయాలి

మామునూరు: అక్రమంగా అరెస్ట్ చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహంకాళి జిల్లా ఇన్‌చార్జ్ బన్న ప్రభాకర్ హెచ్చరించారు. ఈమేరకు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీఏ జంక్షన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మల్లాడి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జలగం రంజిత్, మైదం వీరస్వామి, ఎర్ర రాములు, సాంబారి కిషోర్, మైదం అజయ్, రాందాస్, అభిలాష్, యాడాల సమ్మయ్య, సుధాకర్, సుమన్, దయాకర్, నాగరాజు, తరుణ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

హసన్‌పర్తి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ పదో తరగతి హిందీ పేపర్ లీకేజీకి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ పార్లమెంటరీ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మాధవి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు

కాజీపేట: కాజీపేట పట్టణంలో పలువురు బీజేపీ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్‌తో పాటు డివిజన్ అధ్యక్షుడు భగవాన్‌దాస్ ఉపాధ్యాయతో పాటు పలువురు నాయకులను తెల్లవారుజామున ఎస్సై రవికుమార్ అరెస్ట్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అరెస్ట్ నేపథ్యంలో నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

ఉద్యోగ, వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



ఢిల్లీలో ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రతినిధులు

కేయూ క్యాంపస్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు కేయూ నుంచి ఉద్యోగులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఢిల్లీలో బుధవారం నిర్వహించిన భారీ ప్రదర్శనలో కేయూ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఉద్యోగ సంఘాల బాధ్యులు కచ్చకాయల చిరంజీవి, మెట్టు రవి, రవికుమార్, నందయ్య, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బావులపై జాలీల ఏర్పాటుకు చర్యలు



బొల్లికుంటలో బావిని పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఖిలా వరంగల్: వరంగల్ 17వ డివిజన్ ఆదర్శనగర్, స్తంభంపెల్లి, వసంతాపురం, దూపకుంట, గాడిపెల్లి, బొల్లికుంట గ్రామాల్లోని పలు మంచినీటి బావులపై ఐరన్ జాలీ ఏర్పాటుకు బల్దియా ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో బల్దియా అధికారులతో కలిసి ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు బావులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బావుల్లో చెత్తాచెదారం పడకుండా, ప్రమాదాలకు తావులేకుండా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సోల్తీ భూమాత, రాంబాబు, బరుపట్ల రవి, రాజు, మధు, సారయ్య, సోల్తీ నరేందర్, కిషోర్, శ్రీపతి రామ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

శ్వేతార్కుడికి అభిషేకం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి ఉత్సవ విగ్రహానికి పండితులు గంగాజలంతో బుధవారం అభిషేకం జరిపించారు. దేవాలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో సహస్ర నామార్చనలతో పాటు ప్రత్యేక అలంకరణ చేశారు.

వైభవంగా బండ్ల తిరుగుట

వరంగల్ చౌరస్తా: గోవిందరాజుల ఆలయం వద్ద బండ్లు తిరుగుట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈమేరకు ప్రభ బండ్లకు ఎదురెగి పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాస్వామి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అనిల్, ఆదినారాయణ పాల్గొన్నారు.

బీఆర్‌హెచ్‌పీఎస్ పోస్టర్ ఆవిష్కరణ

దేశాయిపేట: రాజ్యాంగం ప్రసాదించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ప్రైవేట్ సంస్థల్లో అమలు చేయాలన్న డిమాండ్‌తో బడుగు రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి (బీఆర్‌హెచ్‌పీఎస్)ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు చింత భాస్కర్ అన్నారు. ఈమేరకు బీఆర్‌హెచ్‌పీఎస్ పోస్టర్లను దేశాయిపేట సీకేఎం కళాశాల జంక్షన్‌లో బుధవారం విడుదల చేశారు. కట్టయ్య, కలకోట్ల ప్రభాకర్, దామెర శ్యాం, తరాల కుమార్, జన్ను రవి, కొడిశాల నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

ఖిలా వరంగల్: కరీమాబాద్ రోడ్డులోని న్యూ కౌటిల్యాస్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రిన్సిపాల్ కోడం సబిత ఆధ్వర్యంలో రెండోరోజు బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్కూల్ కరస్పాండెంట్ కోడం శ్రీధర్ హాజరై చిన్నారులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో గీజూబాయి, డైరెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప శరణుఘోష



పూజలు చేస్తున్న కార్పొరేటర్లు పద్మ, రవి

ఖిలా వరంగల్: ఉర్సు కరీమాబాద్‌లోని శివాంజనేయ దేవస్థానంలో అయ్యప్ప సేవా సమితి, నాగమయ్య కుటీరం ఉర్సు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పూజ బుధవారం వైభవంగా జరిగింది. ఈ పూజకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు తరలిరావడంతో అయ్యప్ప శరణుఘోషతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అర్చకులు అనంతమూర్తి శర్మ, బత్తిని సుభాస్‌గౌడ్ గురుస్వాముల నేతృత్వంలో అయ్యప్పపడి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్లు పోశాల పద్మ, స్వామి, మరుపల్లి రవి, గుండు చందన, పూర్ణ హాజరై అయ్యప్పస్వామి దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

